# భలే స్నేహమండీ!

## మిత్రరాజ్యాలమని బాకాలూదుకునే అమెరికా-రష్యా పట్లకూడా మెళకువతో వుండవలసిరావడం శోచనీయం!

భలే స్నేహమండీ ఇది! కాని దీని తాత్పర్యం స్నేహంచేసే రెండు పక్షాలలో ఒక పక్షానికి అర్థంకాలేదు. అర్థమయితే మన ప్రధాని ఇట్లా ఎందుకంటుంది?: "ప్రతిదేశం ఎవరికైనా సాయం ఇవ్వవచ్చును. అందులో మనం కల్పించుకోము. కాని, పూర్వం అమెరికా పాక్‌సీమకు ఆయుధాలిచ్చినప్పటి అనుభవం మాకున్నది. అమెరికన్ అధికార్లు ఎన్ని హామీలిచ్చినా, పాకిస్తాన్ ఆ ఆయుధాలను మాకు విరుద్ధంగా వినియోగించింది. అట్లే, పాక్‌సీమను సోవియట్ యూనియన్ కంట్రోల్ చేయగలదా అనేది మా సంశయం. అందువలన, సహజంగా సోవియట్ నిర్ణయంపట్ల మాకు సుముఖత లేదు."

ఇంకా వింటారా ఆవేదనతో మన ప్రధానివల్కిన పల్కులు?: "విదేశీ ఆయుధాలు తనవద్ద వున్నందువలననే పాకిస్తాన్ మాపై దండయాత్ర చేయగలిగిందని 1965 లో పాకిస్తాన్ దురాక్రమణ అనంతరం నుండీ మేము చెబుతూనేవున్నాము. పాకిస్తాన్‌తో సమంగా ఇండియాను పరిగణించరాదు. పాకిస్తాన్ దురాక్రమణ చేసింది. భారతదేశం ఏదేశంమీదా దురాక్రమణ చేయులేదు. పాకిస్తాన్-చైనాలు భారతభూమిపై దురాక్రమణ మునుపు చేయడమేగాక ఇప్పుడు మళ్ళీ మా ప్రజలలో కొందరిని ఎదురుతిరగడానికి ప్రోత్సహిస్తున్నది."

వారం వారం

దేశ త్రిమూర్తి

ఇంత స్పష్టంగా మన ప్రధాని అంతర్జాతీయదృష్ట్యా మన పరిస్థితిని చిత్రించడం ఇదే ప్రథమం. ఈ ధోరణికి దేశం స్వాగతం పల్కింది.

ఈ పలుకులు ప్రసారమైన 24 గంటలలోగా మన రాష్ట్రపతి సమక్షంలో మాస్కోలో మనకు రష్యా ప్రధాని కొన్ని ఉపశమన వాక్యాలను పల్కినాడు. భారత-సోవియట్ యూనియన్ అనురాగాలలో ఏ మాత్రం సడలింపు లేకుండానే, పాక్‌సీమతో రష్యా బాంధవ్యం కలవుతూ వుంటుందన్నాడు. మన ప్రధాని వేసిన ప్రశ్నలకు, వెల్లడించిన శంకలకు రష్యా ప్రధాని పలుకులలో సమాధానంలేదు.

అట్టి సమాధానం స్పష్టంగావుంటే, పాక్‌సీమతో రష్యా బాంధవ్యానికి అటంకం వస్తుంది. ఈ సమయంలో చైనా, రష్యా అమెరికాలకు పాకిస్తాన్ పై అభిమానం తప్పదు. పరిస్థితి అట్టిది. ప్రపంచ రాజకీయాలట్టివి.

ప్రపంచరాజకీయాలలో స్నేహం అనే పదానికి ఎటువంటి నిర్వచనం వుంటుందో ఈ శీర్షికలో పదేపదే తెలియజేసిన సంగతి చదువరులెరుగ. చదువరులకు తెలిసిన ఈ విషయం, ఈ మర్మం ప్రభువులెరుగరా? ఎరుగుదురుగాని మైకం కమ్మింది. తండ్రికి చైనా విషయంలో, బిడ్డకు రష్యా విషయంలో! కాదంటారా?

అంతే రష్యా విరోధులు మాకు ఇష్టులని భావించకండి. అమెరికా విరోధులుగానీ, రష్యా విరోధులుగానీ మనకేమీ ఉపకారం చేయబోరు. వారు పెద్దగా తిడితే అవిట్టు గాలికిపోతవి లేదా చిన్నగా తిడితే అవి తమకే తగులుతవి. ఒకరితో విరోధం మనకెందుకు? భాగ్యవశాత్తూ మనదేశంలో అట్టి విరోధులెవరూలేరు. మనలో మనకు సరిపడక మనం ఆయాదేశాలంపేరిట ఒకర్నొకరం నిందించుకుంటాం. అంతే.

ప్రేమ విషయంవేరు. ఒకొక్కదేశాన్ని కొందరు కొందరు గాఢంగా అభిమానిస్తారు. అది వేరేవిషయం. అట్టి అభిమా

—కొరకు 11 వ పేజీలో

## లోకవృత్తం

లోక సంచారి

## జెక్ సీమలో 'హంగరీ'ని జరిపిస్తావా, రష్యా?

జెక్ సీమలో 'హంగరీ' ని జరిపిస్తావా, రష్యా? జరిపిస్తే ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో రష్యా ప్రాముఖ్యం అంతటితో అంతరిస్తుంది. జరిపించకపోతే రష్యా చరిత్రలో నూతనాధ్యాయం ఆరంభమవుతుంది జెక్‌సీమలోని పరిణామానికి రష్యా స్వాగతం పలకవలెను. క్రూషేవ్-కోసిగిన్ హయాములో కమ్యూనిస్టులకు స్వేచ్ఛానిర్వచనం పట్టించని అందరెరుగుదురు. ఆ వత్తిడాన్నే జెక్‌సీమ సాగించింది. అందువలననే యుగోస్లావియా దానిని సంపూర్ణంగా బలపరచినది.

హంగరీలో కథ వేరు. అక్కడ విప్లవాన్ని ఆరంభించినది కమ్యూనిస్టులు. వారే కానవరకు పరిస్థితిని కంట్రోల్ చేసివుంటే, నాటినుండీ లిబరల్ కమ్యూనిస్టులకు, కన్సర్వేటివ్ కమ్యూనిస్టులకు గల తేడా తెలిసిపోయేది. కాని ఆ విప్లవంలో

—కొరకు 11 వ పేజీలో

సుఫల

ఎటువంటి పంటకైనా
ఎటువంటి భూమికైనా

సుఫల
20 : 20
(ట్రాంబేవారి సరికొత్త మిశ్రమ ఎరువు)

సుఫలలో ఏమున్నది?

నత్రజని 20 శాతము - ఇందులో

- 48 శాతము నైట్రేట్ రూపంలో ఉండి వెంటనే మొక్కలు నవకంగా పెరగటానికి తోడ్పడుతుంది.
- 52 శాతము అమోనియా రూపంలో పెరిగే పంటకు సహాయపడి వృద్ధిచేస్తుంది.

ఫాస్ఫేటు 20 శాతము

- నూటికి నూరుపాళ్ళు సంపూర్ణంగా వినియోగం అవుతుంది. అందులో 30 శాతం వెంటనే నీటిలో కరిగి మొక్కలు వెంటనే పీల్చుకునే రూపంలో వుంటుంది.

ఇతర పోషక పదార్థములు –

- మెగ్నీషియం – మెగ్నీషియం ఆక్సైడ్‌గాను దాదాపు 1.75 శాతము.
- గంధకం – సల్ఫర్ ట్రైఆక్సైడ్‌గా 1 శాతము.
- కాల్సియం – కాల్సియం ఆక్సైడ్‌గా 14 శాతము.

★ ఆంధ్రరాష్ట్రంలో ప్రతిచోటా అనుమతి పొందిన మా స్థానిక డీలర్లవద్ద సమృద్ధిగా లభిస్తుంది ★
★ ఉచిత భూసార పరీక్షకు, వ్యవసాయ విషయాల సలహాలకు క్రింది చిరునామాకు వ్రాయండి ★

ప్రాంతీయ ఆఫీసు:–
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్,
5-10-173, ఫతేమైదాన్‌రోడ్డు, హైదరాబాద్ - ఫోన్ - 37616.

